రేపటి నుంచి వాగ్గేయకార ఆరాధన సంగీతోత్సవాలు

నల్లకుంట: శ్రీరామగాన సభ ఆధ్వర్యంలో ఈనెల 23 నుంచి 29 వరకు వాగ్గేయకార ఆరాధన సంగీతోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని గానసభ కార్యదర్శి కొణికి సాయి, శ్రీనివాస శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యూ నల్లకుంటలోని శ్రీ సీతా రామాంజనేయ సరస్వతి(న్యూ రామాలయం) ప్రాంగణంలో వారం రోజుల పాటు ఈ వేడుకలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం 5.30 గంటలకు సంగీత కచేరీలు ఉంటాయని చెప్పారు. సంగీతాభిమానులు పెద్ద ఎత్తున హాజరై సంగీతోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని అరెస్టు చేయాలి

ముషీరాబాద్: సోషియల్ మీడియాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని అరెస్టు చేయాలని నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం చేస్తున్న అసత్యపు ఆరోపణలపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జెల్లు శ్రీనివాస్‌యాదవ్, ముఠా జైసింహ, విష్ణువర్ధన్‌రెడ్డి, కిషోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ బీజేపీ నూతన కమిటీ

ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్ బీజేపీ నూతన కమిటీ అధ్యక్షులుగా కంచికుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శులుగా దుర్గంబాబు, భార్గవాచారి నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా గణేష్‌కుమార్, సాయికుమార్, వెంకటేష్, అపర్ణ, కార్యదర్శులుగా కిరణ్‌కుమార్, జయశ్రీ, మహాలక్ష్మి, సందీప్, కోశాధికారిగా విజయానంద్, సభ్యులుగా నానిను నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కంచికుమార్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి పదవీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ సుప్రియకు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

చిక్కడపల్లి: అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అధికారులను ఆదేశించారు. గాంధీనగర్ డివిజన్‌లో శనివారం నేతాజీనగర్ ఎస్ఆర్టీలో రూ.18 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పావనితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజవర్గంలోని రోడ్డు పనులపై దృష్టి పెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినయ్‌కుమార్, ముఠాజైసింహ, రాకేష్‌కుమార్, వి.నవీన్‌కుమార్, ముఠానరేష్, శ్రీకాంత్, పున్న సత్యానారాయణ, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కవాడిగూడలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు


కవాడిగూడ: కవాడిగూలో నీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ తెలిపారు. శనివారం ఏవీ కళాశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ స్టాటిక్ ట్యాంక్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై బస్తీవాసులతో కలిసి ప్రారంభిచారు. స్థానికంగా ఎలాంటి సమసన్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి. రవీందర్, నాయకులు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, జి.వెంకటేష్, బొల్ల రమేష్, కుమార్‌గౌడ్, బస్తీవాసులు నరహరి, నరేందర్, కిషన్ పాల్గొన్నారు.

ప్రొ. జయశంకర్‌కు నివాళి

చిక్కడపల్లి: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ వర్ధంతిని శనివారం గాంధీనగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్ చౌరస్తాలోని ప్రొ. జయశంకర్ విగ్రహానికి ఎమ్మెల్యే ముఠాగోపాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముఠా జైసింహ, రాకేష్‌కుమార్, నరేష్, పున్న సత్యానారాయణ, ముచ్చుకుర్తి ప్రభాకర్, దేవయ్య, ఎస్టీ ప్రేమ్, హనుమంతు, విఠల్ పాల్గొన్నారు.

భవనంపై నుంచి ఇనుపరాడ్డు పడటంతో మహిళకు గాయాలు

బిల్డర్‌పై కేసు నమోదు చేసిన దోమలగూడ పోలీసులు



కవాడిగూడ: దోమలగూడ పూల్‌బాగ్‌లో నిర్మాణంలో ఉన్న ఓ భవనం పై నుంచి ప్రమాదవశాత్తు ఇనుపరాడ్డు జారిపడటంతో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గురువారం నిర్మాణంలో ఉన్న భవనంలోని వాచ్‌మెన్‌కు బెలూన్ అమ్ముతున్న మహిళపై ఇనుపరాడ్డు పడటంతో తలకు తీవ్రంగా గాయమయ్యింది. ఇది గమనించిన స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సదరు మహిళ ప్రాణపాయస్థితిలో ఉన్నట్లు సమాచారం. భవన నిర్మిస్తున్న బిల్డర్ హనుమంతరావుపై కేసు నమోదు చేసినట్లు దోమలగూడ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

కొత్త బీఎల్‌ఓలు వచ్చేశారు..!

- సికింద్రాబాద్ నియోజకవర్గంలో పూర్తయిన కసరత్తు
- వివిధ శాఖల నుంచి కొత్తగా 58 మంది సర్దుబాటు
- వారంలో ఇంటింటా ఓటరు జాబితా పరిశీలన
- పకడ్బందీగా ప్రక్షాళనకు కార్యాచరణ సిద్ధం



బూత్‌లెవల్ ఆఫీసర్ల నియామక ప్రక్రియలో సికింద్రాబాద్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ డి.సుభాష్‌రావు

సికింద్రాబాద్ నియోజకవర్గం

బూత్‌లు:	220
ఓటర్లు:	2,68,716
పురుషులు:	1,33981
మహిళలు:	1,34706
ట్రాన్స్‌జెండర్లు:	29

సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీఎల్‌ఓల మార్పు కసరత్తు పూర్తయ్యింది. బూత్‌లెవల్ ఆఫీసర్ల వ్యవస్థలో సమూలంగా మార్పులు తేవాలని ఇందుకోసం కనీసం జూనియర్ అసిస్టెంట్ స్థాయి మొదలు సూపరింటెండెంట్ హోదా గల ఉద్యోగులను మాత్రమే బీఓఎల్‌గా నియమించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సికింద్రాబాద్ నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ డి.సుభాష్‌రావు నేతృత్వంలో ఎన్నికల విభాగం అధికారులు హేమలత, పవన్ బీఎల్‌ఓల జాబితాను సిద్ధం చేశారు. వీరంతా త్వరలోనే ఇంటింటా తిరుగుతూ ఓటర్ జాబితాను ప్రక్షాళన చేయనున్నారు

58 మంది తొలగింపు

◆ నియోజకవర్గంలో 220పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. గతంలో ఒక్కో బూత్‌కు ఒక్కరు చొప్పున 220 మంది బూత్ లెవల్ ఆఫీసర్లను నియమించారు. వారిపై మరో 25మందిని పర్యవేక్షక అధికారులుగా ఉన్నారు. వీరంతా జీహెచ్ఎంసీ ఉద్యోగులు కావడం గమనార్హం. ఇదిలా ఉండగా బూత్ లెవల్ ఆఫీసర్లుగా పనిచేసే ఉద్యోగులకు ఉండాల్సిన అర్హతలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలను జారీచేసింది. కనీస విద్యార్హత టెన్త్ పాస్ అయిన ఉద్యోగులు మాత్రమే బీఓఎల్‌గా పని చేయాలన్న నిబంధన ఉంది. దీని ప్రకారం ప్రస్తుతం నియోజకవర్గంలో బీఎల్‌ఓలుగా పనిచేస్తున్న 220 మందిలో జీహెచ్ఎంసీ ఉద్యోగుల్లోంచి 58 మందిని తొలగించాల్సి వచ్చింది. ప్రస్తుతం 162 మంది జీహెచ్ఎంసీ ఉద్యోగులను మాత్రమే కొనసాగిస్తూ మిగతావారిని సిటీ సివిల్ సప్లై, కమర్షియల్ ట్యాక్స్, తెలంగాణ రాజ్యాభిలేఖన పరిశోధన విభాగాల నుంచి 58 మందిని నియమించారు.

ప్రక్షాళన తీరు

◆ బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటా తిరుగుతూ ఓటరు జాబితాను సమూలంగా ప్రక్షాళన చేయాలని అధికారులు సూచిస్తున్నారు. తప్పుల సవరణ, కొత్త పేర్లు చేర్చడం, మృతుల పేర్లు, చిరునామా మారిన వారిని జాబితా నుంచి తొలగించడం వంటి వివరాలను పకడ్బందీగా జాబితాలో నమోదు చేస్తారు.

◆ ఒకే భవనంలో నివసిస్తున్న కుటుంబాలకు చెందిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ బూత్‌లో ఓటు వేసేలా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించింది.

◆ గతంలో విద్యార్హత లేని వారు బీఓఎల్‌గా పని చేసిన నేపథ్యంలో పేర్ల నమోదు, ఇంటి నంబర్ల నమోదులో తప్పులు చోటు చేసుకున్నాయి. ఈసారి అలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోనున్నారు.

◆ ఒక్కో పోలింగ్ బూత్‌లో 1400 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కువ మంది ఓటర్లు ఉంటే సమీపంలోని పోలింగ్ బూత్‌కు భవనంలోని ఓటర్లందరినీ బదలాయించేందుకు చర్యలు తీసుకుంటారు. ఇందుకోసం పక్కాగా నజరీనక్షాలు రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఆగస్టు నాటికి జాబితా పూర్తి

◆ ఓటర్ జాబితా ప్రక్షాళనను కొద్ది రోజుల్లో ప్రారంభిస్తామని సికింద్రాబాద్ నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ డి.సుభాష్‌రావు తెలిపారు. వివిధ విభాగాల నుంచి వచ్చిన ఉద్యోగులతో సమర్థవంతమైన బీఎల్‌ఓ వ్యవస్థను ఏర్పాటు చేశామని, ఈ ఆగస్టులోగా ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖలో జేఏసీ ఆవిర్భావం



కాచిగూడ తుల్జాభవన్‌లో జరిగిన జేఏసీ సమావేశంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉప కమిషనర్లు, సహాయ కమిషనర్లు, హెడ్ ఆఫీస్ స్టాఫ్, మఫిసిల్ స్టాఫ్, కార్యనిర్వహణాధికారులు, దేవాలయ సిబ్బంది, ప్రధాన దేవాలయ ఏఈఓలు శనివారం సమావేశమయ్యారు. కాచిగూడలోని తుల్జాభవన్‌లో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జేఏసీని ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖలో వివిధ విభాగాల్లో ఉన్న సమస్యలను ఐక్యంగా పరిష్కరించేందుకు వీలుగా జేఏసీని ఏర్పాటు చేసినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు.

◆ వివిధ ప్రభుత్వ శాఖల నుంచి ఉద్యోగులను దేవాదాయ ధర్మాదాయ శాఖకు డిప్యూటేషన్‌పై కార్యనిర్వహణ అధికారులుగా తీసుకురావడానికి జరిగే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేవాదాయ శాఖలో సర్వీస్‌కు సంబంధించిన విషయాలను వెంటనే పరిష్కరించి అర్హులకు వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా జేఏసీ స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు సంధ్యారాణి, విజయరామారావు, కె.రామాంజనేయులు, ఎస్.బాబు శంకర్, ఎం.పల్లవి, బి.రమణ, ఎ.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలి



విజేతలకు మెమోంటోలు అందజేస్తున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, డీసీపీ ఎస్.చైతన్య తదితరులు

ముషీరాబాద్: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ సూచించారు. మోదీ 11ఏళ్ల పాలనను పురస్కరించుకుని డివిజన్ గాంధీనగర్‌లో షెటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, డీసీపీ ఎస్.చైతన్యతో కలిసి విజేతలకు మెమోంటోలు, సరిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోదీ క్రీడాకారులను ప్రోత్సహించడానికి పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించారని తెలిపారు. దేశ వ్యాప్తంగా క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. యోగాను ప్రపంచంలోని వంద దేశాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు భరత్‌గౌడ్, కార్పొరేటర్లు పావని వినయ్‌కుమార్, రచనశ్రీ, నియోజకవర్గ కన్వీనర్ రమేష్‌రాం, నాయకులు రాజశేఖర్, బబ్లూ, బిజ్జి కనకేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత నైపుణ్యాలు మెరుగు పర్చుకోవాలి

ఓయు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్



కాచిగూడ: నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలని అప్పుడే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని ఓయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొ.శశికాంత్ అన్నారు. శనివారం బర్కత్‌పురలోని అవంతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన 'అచీవర్స్ డే–2025'కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ పోటీ ప్రపంచంలో నైపుణ్యాలు ఉన్న వారికే ఎక్కువ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విద్యాసంస్థల చైర్మన్, ఎమ్మెల్యే ఎం.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ... అవంతి కళాశాలలో నిర్వహించిన ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌లో 300 పైగా విద్యార్థుల ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేబాశిష్ ఘోష్, డాక్టర్ జయప్రద, డా. రాకేష్, డా. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు పాస్టర్ల ఆశీర్వచనం

చిక్కడపల్లి: ఎస్సీ, ఎస్టీ, మైనార్టీస్, డిసేబుల్డ్, హ్యాండీక్యాప్డ్ సీనియర్ సిటిజన్స్ మంత్రిగా శనివారం సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్‌ను టీయూసీపీఏ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి మంత్రిని ఆశీర్వదించారు. టీయూసీపీఏ ప్రధాన కార్యదర్శి గోనె సల్మన్‌రాజ్ ఆధ్వర్యంలో సభ్యులు మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఆస్తిపన్ను చెల్లించని భవనం సీజ్

ముషీరాబాద్: ఆస్తిపన్ను చెల్లించని రాంనగర్‌లోని రెడ్ బాకెట్ బిర్యానీ భవనాన్ని జీహెచ్ఎంసీ ముషీరాబాద్ సర్కిల్ టాక్స్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్, బిల్ కలెక్టర్ సునంద తదితరులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రెడ్ బకెట్ బిర్యానీ కొనసాగుతున్న భవన యజమాని గత 9 ఏళ్లుగా ఆస్తిపన్ను చెల్లించడం లేదన్నారు. ఈ భవనానికి సంబంధించి రూ.9.80 లక్షల ఆస్తిపన్ను పెండింగ్‌లో ఉందన్నారు. ఇప్పటికే అనేక పర్యాయాలు నోటీసులు ఇచ్చామన్నారు. అయినా బిల్లు చెల్లించడంలో భవన యజమాని నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో భవనాన్ని సీజ్ చేశామని తెలిపారు. ఆస్తి పన్ను చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా... చెక్కులు ఇచ్చి వాటిని బౌన్స్ చేసినా ఆ భవనాలను సీజ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సీజ్ చేస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

లింగాలగడ్డ సెయింట్ మేరీ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



నల్లకుంట మాతృశ్రీ గ్రౌండ్‌లో యోగా డేలో బీజేపీ నేత డా. గౌతంరావు, కార్పొరేటర్ అమృత



అంబేద్కర్ కళాశాలలో యోగా మాస్టార్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ మట్టా శేఖర్



సుందరయ్య పార్కులో జరిగిన యోగా డేలో వాకర్స్



అశోక్‌నగర్‌లోని ప్రిన్సిపల్ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ కార్యాలయంలో..



ఆరోగ్యసూత్రం..



యోగా.. అందరూ చేయాలిగా..!

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో జరిగింది. ఉదయం పార్కులు, మిద్దెలు, స్కూళ్లలో యోగా డే సందడి నెలకొంది. యోగాసనాలు వేస్తూ.. కొందరు ధ్యానం చేస్తూ.. మరికొందరి యోగాపై అవగాహన కల్పిస్తూ కనిపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రపంచానికి భారత దేశం అందించిన అద్భుతాల్లో యోగా ఒకటని అన్నారు. యోగాసనాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రపంచం తెలుసుకుని యోగాను ఎంతో ఆదరిస్తున్నారు. యోగాతో ప్రధానంగా మానసిక, శారీరక ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఇంటర్‌నేషనల్ యోగా డేలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు సైతం పాల్గొని ప్రతి ఒక్కరూ.. ప్రతి రోజూ యోగా చేయాలనే సందేశాన్ని ఇచ్చారు.

– అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ బృందం

యోగాభ్యాసం..





అంబర్‌పేటలోని హిమావతి స్కూల్‌లో..



చిక్కడపల్లి కమ్యూనిటీహాల్‌లో...



కాచిగూడలోని కర్ణాటక సాహిత్య మందిర్‌లో...



నెహ్రూనగర్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో జరిగిన యోగా డేలో విద్యార్థులు, విశ్వహిత సేవా ట్రస్ట్ సభ్యులు



బాగ్ అంబర్‌పేటలోని రమణ మహర్షి ఆశ్రమంలో



వివేక్‌నగర్ పీపుల్స్ పార్క్‌లో.. కార్పొరేటర్ పావని, వాకర్స్



ఇందిరాపార్కులో యోగా గురువులను సన్మానిస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ, డీఎంసీ రామానుజులురెడ్డి





ముషీరాబాద్ ప్రాథశాలలో యోగా చేస్తున్న డిప్యూటీ ఐఓఎస్ స్వరూపారాణి, ఉపాధ్యాయులు



భోలక్‌పూర్ యూపీహెచ్‌సీలో యోగా చేస్తున్న వైద్యాధికారి డా. మనోజ్‌రెడ్డి, వైద్య సిబ్బంది